అతని స్నేహం కోసం
ఆ వయసులో
ఆమె ఎందుకు
ఆరాటపడింది?

స్వాతి కథ

# మనసున మనసై

అప్రయత్నంగా ఫోన్ వైపు కదిలింది అభిజ్ఞ

డయల్ చెయ్యబోతూ ఒక్క క్షణం ఆగింది. ఆతనేమయినా అనుకుంటాడేమో!

తలెత్తి గోడ గడియారం వంక చూసింది.

పావు తక్కువ పన్నెండు.

ముందుకి కొంచెం వంగి తొంగి చూసింది దీక్ష గదిలోకి. ట్రాన్సిస్టర్ సన్నగా ట్యూన్ చేసి వుంది.

గుండెల మీద పుస్తకం.

టేబుల్ లైట్ అలాగే వెలుగుతోంది.

గబగబా అటువేపు నడిచి— రెండు నిమిషాల్లో వెనక్కు తిరిగింది.

శ్రీకాంత్ గాఢ నిద్రలో వున్నాడు.

ఒక్కసారి పాతికేళ్ళ గతం గుర్తుకు వచ్చింది.

అప్పట్లో—

నిద్ర రాక, అర్ధరాత్రి కాఫీ త్రాగి, టేప్ రికార్డర్ ఆన్ చేసి 'ఏకవీర' పాటలు వినడం.

ఒక్కోసారి—

శ్రీకాంత్ పాడటం.

''నీకు నేనూ, నాకు నువ్వూ— ఎవరూ లేరన్న దిగులెందుకు అభీ''

అని ఓదార్చే శ్రీకాంత్

ఏమైపోయిందా 'నియర్‌నెస్'?

అప్పటిలా శ్రీకాంత్ ముందు మనసువిప్పి చెప్పలేని బలహీనత... ఎలా వచ్చాయీ అడ్డుగోడలు— చూస్తుండగానే. పెళ్ళై వెళ్ళిపోయిన 'సౌమ్య' గుర్తుకు వచ్చింది. విన్ననే



ఉత్తరం వచ్చింది.

"అమ్మా నేను చాలా సంతోషంగా ఉన్నాను. నా గురించి నువ్వేమీ దిగులుపడకు

"మీ అమ్మని చూడాలనిపిస్తే వెళ్ళిరా" అంటాడు విక్కీ—

నిజం చెప్పనా?

నేనే అతన్ని వదిలి రాలేకపోతున్నాను" అంటూ

సంతోషం.

దీక్ష సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేరవుతూ బిజీ

***

మేను చుట్టూ రా అల్లుకు సాలెగూడై ఉనికిని బంధిస్తూ...

నా చుట్టూ అనంతానంత జలరాశిలా జనం.

అయినా ఒంటరిగా నేను''

అతని కవిత తిరిగి మనసులో కదిలింది

''సౌకుమార్యపు టిచ్చ్యరకన్నెలా
నా మనసు
వేడి తగిలితే
ద్రవించి కన్నీరై...
గాలి సోకితేనే
చలించే
మబ్బు ముక్కై...''

అతని కవితలు వింటుంటే మనసు ఆ మాటలుగా మారిపోయినట్టు, అతను మెత్తని స్వరంతో మాట్లాడుతుంటే, ఆప్యాయత అమృతం చుక్కలుగా శబ్దిస్తూ...

''మీ కవితలు చదివాను''

''కవిత చదవగలగటం— సజీవత్వం పలికే మీ మనసుకు ప్రతీక...''

''ఊహు... మీరు పొగడ్త అనుకోకపోతే... మీ కవిత చదువుతుంటే, ఆ మాటల్లో ఒక అక్షరాన్ని కాకపోయాను కదా అనిపిస్తుంది''

''చూస్తుంటే మీరే కవుల్లా వున్నారు...'

''నేను రాయలేను— కాని నా భావాలకు మీ కవితలు అద్దం పడ్తున్నాయా అనిపిస్తుంది''

''బహుశా నా అక్షరాలు మీ హృదయ సీమల్లోంచి ఎగిరి వచ్చిన రాచిలుకలేమో!''

ఆ పరిచయం కొంచెం కొంచెంగా ఎదిగి,

''మీ పేరు అభిజ్ఞ అనేకంటే మనోజ్ఞ అంటే బాగుంటుందేమో'?

''అలాగని ఇంతవరకూ ఎవరూ అనలేదు''

''నేనన్నానుగా?''

''...''

''రాత్రి మీ గురించి ఓ కవిత రాసాను''

''నిజం... ఇంతాలస్యంగానా చెప్పడం... ఏదీ...''

''ఊహు. చూపించలేను...''

''అదేం?''

''వినిపిస్తాను''

''తొందరగా''

చిరు పొన్నలు రాత్రంతా
రాల్తూ రాల్తూ వెదజల్లిన
సౌరభాన్నలుమునుకొని—
రాత్రంతా ఏడ్చేడ్చి
సొరువుసిల్లిన
గాలి తివాచీ మీద—
సుతారంగా,
ఆనీ ఆనని అడుగుల్ని మోపి—
తూర్పు తెలివాకట
అలుముకునే సింధూరపు తెరలా
అస్పష్టంగా
గుండెలోకి పాకొస్తున్న
నా నేస్తం—
రూపాన్ని చిత్రించలేని

ఈ అవ్యక్తత—
పెదవులు పలికించలేని
నీ ముగ్ధత''

ఆమె కళ్ళల్లో రెండు నీటి బొట్లు.

''ఏమిటది... ఏదైనా బాధ పెట్టానా?''

''ఊహు..

బహుశా నా మనసు ఇంత బాగా గ్రహించగలిగిన మిత్రులు మీరొక్కరే''

''మనసునర్థం చేసుకోలేని మైత్రికి అర్థం వుందా అసలు?''

కొన్ని క్షణాలు
అలా అలా
గాలికి కదిలే మేఘాల్లా
అతి మెల్లగా కదిలి—

''మీతో మాట్లాడిన ప్రతిసారీ అనుకుంటాను— ఎక్కువ చనువు తీసుకుంటున్నానేమో,

కొంచెం ముభావంగా వుందామని, కాని మీ ఎదుటికి రాగానే—
నన్ను నేను మరచి—''

''ఎందుకలా అనుకుంటారు... నేనేమైనా తప్పుగా ప్రవర్తించానా''

''ఊహు... అలా ప్రవర్తించరన్న నమ్మకం అందుకే మీ ఎదుట మనసు విప్పి మాట్లాడాలన్న తపన...''

''అభిజ్ఞా... మిమ్మల్ని చూడగానే అనుకున్నాను మీరు చాలా ఎదిగిన మనుషులని... ఎందుకా సంకోచం...''

''సంకోచమా? ఊహు?
ఎక్కడ్నించి మొదలెట్టను...
బహుశా నేనొక్కదాన్నే ఇలా ఆలోచిస్తానో—
నాలాగ ఇంకెవరైనా ఉన్నారో అర్థం కాదు.
పాతికేళ్ళ లోకాన్ని చూసి— జీవితాన్ని విశ్లేషించినా
నా మనసు మాత్రం
చిరుగాలి సోకితే చాలు
రాగాల్ని పలికే



## అక్కడికి

అనసూయని అడిగాడు డాక్టర్.

''మీ ఆయన రాత్రిళ్ళు నిద్రలో లేచి నడిచి వెళ్తుంటారా? ఎక్కడికి వెళ్తారేమిటి?''

''నా చెల్లెలి గదివైపు వెళ్తుంటారు డాక్టర్!'' నెత్తి బాదుకుంటూ చెప్పింది.

—ఎస్.ఎస్.మూర్తి (నెల్లూరు)

శృతిచేసిన వీణ తీగెలాగే వుంది.

వర్షపు చినుకు రాలితే
పులకరించిపోయే
కొత్త మొగ్గలాగే వుంది.
వెన్నెల చిరుస్పర్శకు
వంకర్లు తిరిగే
మంచు పొర మాదిరిగానే వుంది. నా
చుట్టూ లోకం మాత్రం
క్షణక్షణం మారిపోతోంది

చాలాసార్లు ప్రయత్నించాను. మిత్రులతో నా భావుకతనూ, భావాల్నూ పంచుకుందామని

ఒకప్పుడు—

రచయిత్రులుగా మంచి పేరూ, ఖ్యాతీ సంపాదించుకున్న వాళ్ళ ఆలోచనలు.

ఇప్పుడు కూడా.

ఏ నవల రాయాలి, ఎలా డబ్బు సంపాదించాలి.

ఏ నగలు కొనాలి'' స్థాయిని మించట్లేదు

నా భావాల్ని విన్నప్పుడు

వాళ్ళ కామెంట్ ఏమిటంటే—

''అభిజ్ఞని ఏ భావకవో— పూనాడు. ఇక మాన్కోండి. అది కావ్యాలు రాసినా ఆశ్చర్యం లేదు''

మనసుకు స్త్రీ పురుష భేదాలు లేవు కదా!

కానీ అదెంత నిజం.

చాలా మందిని చూస్తాం ప్రతిరోజూ.

కాని మీకు తెలుసనుకుంటాను.

సంస్కారం అనేది ఒక మాస్క్.

కొంచెం సన్నిహితంగా మెలిగితే, మనసు మాట వదిలేసి బాహాటంగా.

''అది నేనంటే పడి చస్తోందన్న'' విమర్శలు.

లోకాన్ని నేను 'కేర్' చెయ్యను.

కాని,

ఎంతో ఉన్నతులనుకున్న వాళ్ళు ఇలా ప్రవర్తించటం...

మీకు అనుమానం వస్తుందేమో—

ఎందుకీ ఆరాటం అని—

'మనిషి లాగే 'మనసూ' ఒంటరిగా మనలేదు.

'మన భావాల్ని' పంచుకునే వాళ్ళ కోసం వెతుకుతూనే వుంటుంది

''ఆగిపోయారేం...
చెప్పండి మనోజ్ఞా...''

''అదేమిటి నా పేరు మర్చిపోయారా?'

''ఊహు!
ఇకపైన మిమ్మల్ని మనోజ్ఞ అనే పిలుస్తాను''

''ఒకప్పుడు అనుకునేదాన్ని—
ఒకప్పుడు అంటే
బహుశా ఏ పాతికేళ్ళ క్రిందటో
అంటే
పెళ్ళికి ముందు, చాలా స్ట్రాంగ్‌గా అనుకునేదాన్ని.

''జనరేషన్ గాప్ అనేది చాలా క్రూరమైనది. ఎంతగా అడ్జస్టయిపోదామని ప్రయత్నించినా.

పెద్దవాళ్ళం మేం. మీరు పిల్లలు అనే 'ఈగో' పేరెంట్స్ వదులుకోలేరు.

అందుకే

మనసా, వాచా నా భర్తతో జీవితం— నిజమైన నెచ్చెలిలా గడపాలని,

అందుకే సాంప్రదాయాల్ని కాదని,

మనసుకు నచ్చిన అతని కోసం— 'నా' అన్న భావన వదులుకుని జీవితాన్ని మలచుకున్నాను.

నా ఆలోచనలు ఫలించాయనుకున్నాను.

చాలా సంవత్సరాలు ఇద్దరి ఆలోచనలూ, ఆశయాలూ ఒకటే అనుకున్నాను.

చాలా సంవత్సరాలు లోకాన్ని మరచి, నేనూ నా ప్రపంచంగా బతికాను.

తరువాత మొదలైంది తపన.

ఎప్పుడు ఎలా మా దారులు వేరయ్యాయో నాకు తెలియదు.

గమనించలేదు.

జీవితం యాంత్రికమైపోయింది.

కాని,

మనసు యాంత్రికం కానంది.

అందుకే సంఘర్షణ. పిల్లలు, చదువులు — సమస్యలు. ఇవన్నీ మామూలే—

అయినా అప్పుడో— ఇప్పుడో

ఓ క్షణాన్ని దొంగిలించి— నా కోసం బతకాలనిపించేది.

ఇరవై నాలుగ్గంటల్లో

పన్నెండు గంటలు ఎవరి ప్రపంచాల్లో ఎవరి యంత్రాల్లో వాళ్ళు బతికినా మళ్ళీ కలిసిన క్షణం నించి.

ఒకటిగా ఊపిరి పీల్చాలని నా ఆశ.

కాని—

అది అసాధ్యమైపోయింది.

దాని కోసం—

బయటి ప్రపంచాన్ని నేను చెరిపేసుకున్నా. శ్రీకాంత్ చెరిపోసుకోలేకపోయాడు.

చీలిక ప్రారంభమైన తేడా గాఢంగా మారింది.

తప్పని బాధ్యతలు, బరువులు

పార్టీలూ — డ్రింకులూ— మనసు విప్పుక్కుమనేది.

శ్రీకాంత్‌కి ఇవన్నీ ఎక్కువైపోయాయా?



## రగ్ బీ ఫుట్‌బాల్

ఇంగ్లాండ్ జాతీయ క్రీడ ఏదంటే 'క్రికెట్' అని క్రికెట్ అభిమానుల్లో చాలామంది చెప్పగలరు. కానీ ఇంకొక క్రీడ గురించి ఆ చాలామందిలో కొందరికే తెలిసి ఉంటుంది. ఆ క్రీడపేరు 'రగ్ బీ ఫుట్‌బాల్.' ఈ ఆటలో 15 మంది ఆటగాళ్ళుంటారు.

అమెరికా జాతీయ క్రీడ 'బేస్‌బాల్', రష్యాకు 'ఫుట్‌బాల్', కెనడాకు 'ఐస్ హాకీ', ఆస్ట్రేలియాకు 'క్రికెట్' అయితే జపాన్ జాతీయ క్రీడ 'జూడో'.

'ఐస్ హాకీ'లోని ఆటగాళ్ళ సంఖ్య '6'.

డా. పాణి (గోరంట్ల)

మనక వెన్నెట్లో
సన్నటి మంచువానలో
అతనితో నడవాలని కోరిక—

రాత్రి పది దాటాక ఇల్లుచేరే అతనికి మసక వెన్నెల— మంచువాన గుర్తుండవు.

ఒళ్ళెరుగని నిద్ర తప్ప.
సంగీత సభలకూ,
సాహితీ సదస్సులకూ
అతనితో వెళ్ళాలని ఆకాంక్ష.

నా ప్రతి అనుభూతీ అతనికి పంచివ్వాలి

'మావి' కావాలి కాని'నాది' అనుకోకూడదు.

"ప్రతి దానికీ నాతో అంటే ఎలా కుదుర్తుంది. నువ్వెళ్ళరాదూ"

"ఇన్ని గంటలు పని చేసాక నాకు మళ్ళీ కూర్చునే ఓపిక లేదు. నువ్వెళ్ళు"

మనసు చచ్చిపోయేది.
కోరిక ఉరేసుకునేది.
మనసు మూగవోయేది.
ఇలా కొన్ని రోజులు....
చివరకు—

మనసులో ఓ కోరిక రూపు దిద్దుకొంది.

నా "మనసున మనసై..." పలికే ఓ స్నేహితుడు కావాలని నా భావాలను స్వేచ్ఛగా అతనితో పంచుకోగలగాలి.

'స్నేహితుడు' అన్నాను.
'స్నేహితురాలు' కాదు.
చాలా మందిని పరిశీలించి చూసాను.
చివరకు తేల్చుకున్న దేమిటంటే—
నిజమైన స్నేహితురాళ్ళు కోటికొకళ్ళు కూడా దొరకరని.

లోకంలో చాలా మటుకు స్వార్థం స్నేహం బురఖాతో దాగి రాజ్యమేలుతుందని

ఎక్కడో అరుదుగా దొరికినా,

ఈర్ష్యాసూయల్ని వదులుకు స్నేహాన్ని పదిలపరచుకోలేరనీ.

మరో ఈగో చెప్పనా—

ముందు నేనే మనసు విప్పి నా కష్ట సుఖాలు, భావాలు పంచుకోలేను.

వెనకాల కించపరుస్తారేమోనన్న బెంగ.

ఇంకా ఎదగని స్త్రీ మనస్సు మీద అపనమ్మకం.

ఇది వరకులా నా వయసు వాకు సమస్యలు సృష్టించదనే అనుకున్నాను.

ఈ వయసులో నా స్నేహాన్ని ఆశించే వాళ్ళు బహుశా చాల తక్కువ మంది వుంటారు.

అయినా స్నేహానికి కావలసినది భావ సమైక్యత కాని

అందుకే,

మీ కవితల్ని విన్నప్పుడూ ఒక్క క్షణం నివ్వెరపడ్డాను.

'ఈ కవితలు ఎప్పుడైనా నేనే రాసానా' అని కూడా అనుకున్నాను.

ఒకసారే విన్నా

నా మనసు వాటిని జాగ్రత్తగా ముద్రించుకుంది.

అందుకే,
మమ్మల్ని వెతుక్కుంటూ
మీ పరిచయం కోసం...
ముందనిపించింది.

నన్ను చూసి నవ్వుకుంటారేమోనని,
అందరిలా ఎగతాళి చేస్తారేమోనని.

అయినా

సాహసించాను.


ఇప్పుడనిపిస్తుంది.

ధైర్యం చెయ్యలేకపోతే—

ఎంత మంచి మిత్రుల్ని పోగొట్టుకునేదాన్నోనని....''

మళ్ళీ మౌనం.

మనసు పంచుకొందుకు భాష అవసరం



ఈ డిజైన్లలో ఇంగ్లీషు అక్షరాలు దాగి వున్నాయి. వాటిని కనుక్కోగలరేమో చూడండి.

— స్క్రిప్ట్ ఆర్ట్: రమేష్ శ్రీరంగం (ఏడవ తరగతి)

అతి తక్కువ.

"అదేమిటి? అలా మౌనంగా వున్నారు"

"ఆ... ఆ...
అదిగో
నా మనసు వాకిట.
మసక వెన్నెల వానలో
మంచుపూలు కురుస్తూ
పరచిన పాలపుంత బాట...
నెచ్చెలీ
గాలికే కందిపోయే
నీ పాదాల్ని
నా గుండె అరచేతులపై
అతి పదిలంగా ఆన్చి...
రమ్మని పలికే.... పాట..."

"వేళాకోళంగా వుందా?"
"లేదు. మనోజ్ఞా...
చాలా సంతోషంగా వుంది.

నన్ను ఓ మిత్రుడిగా అంగీకరించగలగటం.... నా మీద మీ నమ్మకం..
ఈ జన్మకే కాదు జన్మ జన్మలకూ మీ మనసున మనసై మనగలిగే మిత్రుడిగా నిలవాలని ప్రయత్నిస్తాను"

***

క్షణంలో గతాన్ని తిరిగేసుకు
అంతలోనే మనసును సరిచేసుకు

"ఏమనుకోవడమేమిటి? నా మనసు తెలియదా?"

అనుకుంటూ
నంబర్ డయల్ చేసింది అభిజ్ఞ

రెండు సెకన్లు.
"అతని నిద్ర చెడగొడుతున్నానా?"
అనుకునేంతలోనే
ఎవరో ఫోనెత్తారు.
"హలో"?
"మనోజ్ఞా— నిద్ర రావటంలేదా? మనసులో అలజడిగా వుందా?"
అతని తియ్యని స్వరం.
"మీకు తెలుసుగా— సారీ డిస్టర్బ్ చేసానా?"

"ఊహూ— మన మధ్య 'సారీ'ల ప్రసక్తి లేదు.
ఇప్పుడేం చేస్తున్నానో చెప్పనా? ఓ ప్రక్కన చిట్టి బాబు వీణ కాసెట్ మంద్రంగా శబ్దిస్తోంది.

నా కిటికీ లోంచి కనిపిస్తున్న
విరిగిన ఆకసం ముక్కలో
రత్నాల్లా పొదిగిన నక్షత్రాల
ఎద తుపాకుల్లోంచి
దూసుకొచ్చే వెలుగు కిరణాలు—
ఉలిగా మారి
అక్షరాలు చెక్కుతూ..."
"చాలండీ బాబూ రెండునిమిషాల్లో నా లోకం నించి నన్ను నక్షత్రాల్లో నడిపించారు'

నవ్వుతూ ఫోన్ పెట్టేసింది అభిజ్ఞ.

*